# గ్రామ పంచాయతి కార్యాలయము - Puppalguda

మం॥ Rajendranagar జిల్లా. Ranga Reddy జిల్లా.

## ఆజ్ఞాపత్రము

నెం./ జి.పి./ GPPL 96/18.

తేది : 02/07/18

**Under section 120 and 121 of Telangana Act 1994 and Rules issued under G.O.Ms.No.67 PR(PS-IV) Dt. 26-02-2002 and G.O.Ms.No.168 Dt. 07-04-2012 Municipal administration & Urban development dept. Telangana building rules 2012, from time to time rules issued by HMDA are applicable.**

1. పేరు : M/S Ashoka Builders India Pvt. Ltd.
2. తండ్రి / భర్త పేరు : Survey no:- 449/P, Puppalaguda Village,
3. విలాసము : Gandipet mandal (Rajendra Nagar old)
4. ఆర్జీ సమర్పించిన తేది : Ranga Reddy district.
5. నిర్మాణమునకు అనుమతించిన ప్రదేశము : గ్రా. Puppalguda
6. అనుమతించబడిన స్థల వివరములు : సర్వేనెం. 449/P ప్లాట్ నెం. - ఇ.నెం. ....
7. అనుమతించబడిన నిర్మాణము వివరములు : గ్రౌండు ఫ్లోర్ / మొదటి అంతస్థు / రెండవ అంతస్థు / పునర్నిర్మాణము.
8. ఫీజుల వివరములు A. బెటర్ మెంట్ : రూ. 42,68,879 రశీదు నెం. 2654 తేది. 25/06/18.

   B. గృహనిర్మాణ అనుమతి మంజూరు రుసుము : రూ. -

   C. ఇతరములు : రూ. -

   మొత్తము : రూ. 42,68,879/-

* HMDA Proceeding no:- 006785/SLP/R2/U6/HMDA/04012018. dated:- 31/05/18

## నిర్మాణ నిబంధనలు

పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి ..................

1. ఆమోదించబడిన ప్లాను ప్రకారము మాత్రమే స్థలముపై నిర్మాణము గావించవలెను.
2. పంచాయతీ అనుమతికి భిన్నముగా ఎట్టి సవరణలుగూడ ప్లానులో మరియు నిర్మాణములో జరుపరాదు. జరుపవలసినచో పూర్వ అనుమతి పొందవలయును.
3. బిల్డింగ్ రూల్స్ ప్రకారము పబ్లిక్ రోడ్డు నుండి భవనముకు ధరఖాస్తుదారుడు తన స్థలములో కనీసము ...-... అడుగులు,వెనక వైపున ...-... అడుగులు మరియు మిగతా దిశల యందు ...-... అడుగులు ఖాళీ వదలి భవన నిర్మాణము అనుమతి ప్రకారము గావించవలయును.
4. నిర్మాణము అనుమతి నుంచి 24 మాసములో పూర్తి చేయవలయును. అనగా 01/07/2020 లోపల నిర్మాణము పూర్తిగా గావించుకోవలసియుండును. గడువు గతించిన అనుమతికై ఒక మాసము ముందుగా అర్జీ సమర్పించి రెన్యూవల్ గావించుకోవలసి యుండును.
5. గ్రామ పంచాయతి సంబంధిత ఖాళీ స్థలములు, రోడ్లు, వీధులు, మరియు డ్రెయినేజీలపై ఎట్టి నిర్మాణము చేయరాదు. ఆక్రమించరాదు. అట్లు భిన్నముగా చేసినచో యజమాని స్వంత ఖర్చుతో తొలగించవలసియుండును. లేని యెడల చట్టరీత్యా వారిపై చర్య తీసుకొనబడును.
6. గావించబడు నిర్మాణము గ్రామపురోభివృద్ధికి ఆటంకముగా ఏర్పడినచో ఎట్టి అభ్యంతరము తెల్పకుండానే నష్టపరిహారము కోరకుండానే అట్టి నిర్మాణమును తొలగించవలసి యుండును.
7. పాయిఖానా దొడ్డి, సెప్టిక్ ట్యాంకు టైపుతో ఆమోదించబడిన టైపు డిజైనుతో కట్టుకొనవలయును. ప్రతి గృహము సెప్టిక్ లాట్రిన్ మాత్రమే కలిగియుండవలెను.
8. మురికి కాలువల నీరును రోడ్డుమీదకు వదలకూడదు. మరియు గ్రామ పంచాయతి అనుమతి లేకుండా గ్రామ పంచాయతి మురికి కాలవయందు కలుపరాదు.
9. ఆమోదించబడిన ప్లానులు ఎల్లవేళల నిర్మాణము జరుగు స్థలములో పంచాయతి అధికారులు లేదా వారి సిబ్బంది పరిశీలన నిమిత్తము కోరినచో ప్రదర్శింపవలయును. లేనియెడలన నిర్మాణము ఆపుదల చేయబడును.
10. స్థల యాజమాన్యము గురించి తగాదాలు వగైరాలకు పంచాయతికి ఎట్టి బాధ్యత నుండనేరదు.
11. సమయానుసారముగా గ్రామపంచాయితిచే జారీచేయబడు ఇతర నిబంధనలు గూడ పాటించవలసి యుండును.
12. గృహనిర్మాణము, పునర్నిర్మాణములు పూర్తిచేసిన తేది లేదా గృహములో ప్రవేశించిన తేది ఏది ముందు జరుగునో అట్టిది లిఖిత పూర్వకముగా కార్యలయమునకు తెలుపవలయును.
13. భవన నిర్మాణము చేయు ప్లాటు యొక్క కొలతలు రిజిస్టరు డాక్యుమెంటులో చూపిన కొలతలకు భిన్నముగా యుండరాదు. ఒకవేళ ఏవైనా బేదాలు ఉన్న ఎడల ఇట్టి భవన నిర్మాణ అనుమతి ఎటువంటి నోటీసులు లేకుండానే రద్దుపరుచబడును.
14. పై షరతులకు భిన్నము జరిగినచో ఇవ్వబడిన అనుమతి తిరిగి ఎట్టి నోటీసు లేకుండానే రద్దు చేయబడును.
15. వర్షపునీటి ఇంకుడు గుంటలు నిర్మించుకొనవలెను. కాలుష్య నివారణ కొరకు చెట్లను పెంచవలెను.
16. రాష్ట్ర ప్రభుత్వము నుండి గాని కేంద్ర ప్రభుత్వము నుండి గాని లేక ప్రభుత్వ సంస్థల నుండి గాని ఏదైనా అభ్యంతరములు వ్యక్తమైనచో ఇట్టి నిర్మాణ అనుమతిని ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఎప్పుడైనా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీకి సర్వ హక్కులు ఉన్నయని తెలియజేయనైనది.
17. ఈ ఆజ్ఞాపత్రము స్థలముపై ఎలాంటి స్థల ధృవీకరణ ఉండనేరదు.

శ్రీ/శ్రీమతి M/s Ashoka Builders
తండ్రి/భర్త India Pvt. Ltd.

పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి ...........

PANCHAYAT SECRETARY
Gram Panchayat, Puppalguda
Rajendranagar (M), Ranga Reddy Dist.